ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఎడిటర్ : నాగేంద్ర పేజీలు : 4 సంపుటి : 1 - సంచిక 230 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 30- 11 - 2024 వెల-6

## నేను తనిఖీకి వచ్చే సమయంలో ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానం కలిగిస్తోంది: పవన్ కల్యాణ్

- కాకినాడ పోర్టును తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అక్రమ బియ్యం రవాణా చేస్తున్న షిప్ ను పరిశీలించిన వైనం
- ఎన్నికల సమయంలో తాము చెప్పిందే ఇప్పుడు నిజమైందని వెల్లడి
- కేసులు పెట్టినా అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారని అసంతృప్తి

2లో




- అధ్వానంగా ఉన్న 30 హాస్టల్ భవనాల ఆధునికీకరణ
- అందుబాటులోకి సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు
- కార్పొరేట్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు
- కొన్నిచోట్ల ఇప్పటికీ అమలుకాని మెనూ
- నాణ్యమైన భోజనం అందడం లేదంటున్న విద్యార్థులు

## మహారాష్ట్ర సీఎం పదవిపై ఉత్కంఠ...

2లో







జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల రూపురేఖలు మారాయి. అధ్వాన పరిస్థితులు, అరకొర వసతుల మధ్య తీవ్ర ఇబ్బందులతో చదువులు సాగించాల్సిన దుస్థితి తప్పడంతో విద్యార్థుల్లో ఆనందం కనిపిస్తోంది. ఆధునికీకరించిన భవనాలు, సరిపడా మరుగుదొడ్లు, సురక్షిత నీరు అందుబాటులోకి రావడంతో సమస్యలు తొలగిపోయాయని చెబుతు న్నారు. అయితే ఇప్పటికీ కొన్ని వసతి గృహాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు కావడం లేదని వాపోతున్నారు. నగర పరిధిలోని పలు వసతి గృహాలను శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధులు సందర్శించగా, వసతులపై విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల రూపురేఖలు మార్చేందుకు కలెక్టర్లుగా పనిచేసినవారు యత్నించారు. ఇందులో భాగంగా పలు పరిశ్రమల యాజమాన్యాలను కలిసి విశాఖ విద్యా వసతి వికాసం పేరుతో ఆధునికీకరణ పనులకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దీంతో కార్పొరేట్ సంస్థ లు సామాజిక బాధ్యతగా అందించిన నిధులు, ఎంపీ ల్యాడ్స్, ఇతర నిధులతో హాస్టళ్ల రూపురేఖలు మార్చా రు. అధ్వానస్థితికి చేరిన కొన్ని భవనాలను ఆధుని కీకరించారు. శిథిలావస్థకు చేరిన వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించారు. మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు విద్యా ర్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు నిర్మించారు. ఇంకా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం ద్వారా పరిశుభ్ర వాతావరణం నెలకొల్పారు. **రూ. 8.7 కోట్లతో పనులు** సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని 12 వసతి గృహాలకు రూ. 4 కోట్లు, బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని 11 వసతి గృహాలకు రూ. 4 కోట్లు, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఒక వసతి గృహానికి రూ. 70 లక్షలు వెచ్చించి మౌలిక వసతులతో పాటు ఆధునికీకరణ పనులు చేపట్టారు. ట స్పష్టమైన మార్పు కనిపించింది. ఈ చర్యలతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




- ఘన్‌పూర్ రిజర్వాయర్
- బోయినిగూడెం-నవాబుపేట కాల్వ పనులకు నిధులు
- రూ.148.76కోట్లు విడుదల చేసిన సర్కారు
- 15ఏళ్ల తర్వాత అభివృద్ధి పనులు
- 1.07లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

రిజర్వాయర్ స్టేషన్ ఘన్‌పూర్(ఆర్ఎస్)కు ఎట్టకేలకు మోక్షం లభించింది. రిజర్వాయర్ అభివృద్ధికి ఈనెల 27న ప్రభుత్వం 148.76కోట్లను మంజూరు చేసింది. దాంతో వివి?ధరకాల పనులు శరవేగంగా జరగనున్నా యి. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో 2004లో అప్పటి భారీ నీటిపారుదలశాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. 2009లో రిజర్వాయర్ పూర్తయి గోదావరి జలాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటు లోకి తెచ్చింది. రిజర్వాయర్ నుంచి జఫర్‌గడ్, రఘునాథపల్లి, లింగాలఘనపురం మండలాలకు, పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు గోదావరి జలాలను తరలించేందుకు మెయిన్ కాల్వను కూడా ఏర్పాటు చేశారు.

**మరమ్మతు పనులకు నిధులు..**

ఎమ్మెల్యే కడియం గెలుపొందిన తర్వాత గత ఫిబ్ర వరిలో నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఆర్ఎస్ ఘన్‌పూర్ మెయిన్ కెనాల్‌ను ఘన్‌పూర్ నుంచి నవాబుపేట వరకు కాలు వ వెంట పర్యటించారు. అధికారులతో సమీక్షించి కాల్వ పనులు పూర్తి చేసి నవాబుపేట రిజర్వాయర్‌కు జలాలు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో నిధులు తీసుకువచ్చారు.


-మిగతా4లో

గత ప్రభుత్వ భూ కబ్జాలపై

## సీఎం చంద్రబాబు సమీక్ష

**గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భూ కబ్జాలతోపాటు అవినీతి, అక్రమాలపై సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షలో రెవెన్యూ అధికారులకు సీఎం చంద్రబాబు పలు ప్రశ్నలు సంధించారు.**

**అమరావతి, నవంబర్ 29:** గత జగన్ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలతోపాటు భూ కబ్జాలు భారీగా చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో రెవెన్యూ శాఖకు ఫిర్యాదులు సైతం భారీగా అందాయి. ఈ ఫిర్యాదులను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ చొరవ తీసుకుంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అధ్యక్షతన శుక్రవారం అమరావతిలో సమీక్ష నిర్వహించారు.



## తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు శుభవార్త

- ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు ఇకపై 5 శాతం ఐఆర్
- ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మధ్యంతర భృతి
- తాజాగా ఉత్తర్వులు జారీ

2లో




తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ రం గ సంస్థల ఉద్యోగులకు కూ డా ప్రభుత్వ ఉద్యోగులతో స మానంగా ఐఆర్ పెంచుతూ జీవో జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, యూనివర్సిటీల నాన్ టీచింగ్ స్టాఫ్,

## జగన్ కు ఈ అవార్డులన్నీ ఇవ్వొచ్చు

- జగన్-అదానీ అంశంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందన
- జగన్ నిజాన్ని ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శలు
- అవార్డుల జాబితాతో ప్రకటన విడుదల చేసిన మంత్రి

2లో




## ప్లీజ్ నాన్న మమ్మల్ని చంపొద్దు.. కాళ్లు పట్టుకున్నా కనికరించని తండ్రి

ఏపీలోని పల్నాడులో దారుణం జరిగింది. అప్పుల బాధతో తండ్రి తన ఇద్దరి కూతుళ్లను తీసుకుని కాల్వలోకి దూకాడు. దీంతో చిన్న కూతురు చనిపోయింది. పెద్ద కూతురు తండ్రి కాలు పట్టుకుని బతిమిలాడినా అతడి మనసు కరగలేదు. నీటిలోనే పెద్ద కూతురిని విడిచిపెట్టి ఒడ్డుకొచ్చేశాడు.

4లో



## నేను తనిఖీకి వచ్చే సమయంలో ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానం కలిగిస్తోంది: పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కాకినాడ పోర్టును తనిఖీ చేశారు. ఇక్కడ్నించి బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని ఎప్పటినుంచో పవన్ ఆరోపిస్తున్నారు. ఇవాళ ఆయన పోర్టుకు వచ్చి స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను కాకినాడ పోర్టు పరిశీలనకు వచ్చే సయయంలోనే, జిల్లా ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఎంతో కీలకమైన తనిఖీ సందర్భంగా ఎస్పీ ఎందుకు ఇక్కడ లేరని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసిన పవన్ కల్యాణ్ అక్రమ బియ్యాన్ని తరలిస్తున్న భారీ నౌకను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న విషయాన్ని తాము ఎన్నికల ప్రచారం సమయంలోనే చెప్పామని, తాము చెప్పినట్టుగా ఇక్కడ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న విషయం ఇవాల్టి పరిశీలనలో నిజమని తేలిందని పవన్ వెల్లడించారు. వేల టన్నుల బియ్యం పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

కాకినాడ పోర్టు ఫ్రీ ఫర్ ఆల్ అన్నట్టుగా తయారైందని, ఇక్కడ్నించి యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారని వివరించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ బియ్యం అక్రమ రవాణాను పట్టుకుని కేసులు పెట్టినా సరే... పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరా శాఖ అధికారులు నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారని పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు శుభవార్త

సహకార సొసైటీల ఉద్యోగులు, ఆయా సంస్థల పెన్షనర్లు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా మధ్యంతర భృతి అందుకోనున్నారు. మూల వేతనం (బేసిక్ పే)పై 5 శాతం ఐఆర్ పెంచుతున్నట్టు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

ప్రభుత్వం గతేడాది అక్టోబరులో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఐఆర్ పెంచింది. తమకు కూడా పెంచాలన్న వివిధ వర్గాల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రేవంత్ సర్కారు... ఆ మేరకు జీవో జారీ చేసింది.

## అనుసంధానానికున్న అడ్డంకులు సీఎంకు వివరించారా?

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జల వనరుల శాఖలో కదలిక వచ్చింది. పైగా మొన్నటి బడ్జెట్‌లో మెట్ట ప్రాంతాల్లోని పెండింగ్ ప్రాజెక్టులకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి లోబడి బాగానే నిధులు కేటాయించారు. వాస్తవం చెప్పాలంటే కొన్ని ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యయం చేయడం కుదరదు. ఉదాహరణకు%-% గాలేరు నగరి సుజల స్రవంతికి రూ.2438.84కోట్లు కేటాయించారు. కాని ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నాలుగైదు నెలల్లో ఈ నిధులు వ్యయం చేయలేరు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి గోదావరి %-% కృష్ణ %-% పెన్నా నదుల అనుసంధానాన్ని తెరపైకి తెచ్చి దానిపై దృష్టి సారిస్తున్నారు. ఒక విధంగా ఈ అనుసంధానం రాష్ట్రానికి అవసరం కూడా. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ అనుసంధానానికి పలు అడ్డంకులు తప్పవేమో.

ఆ మాట కొస్తే ఈ అనుసంధానానికే కాదు, రాయలసీమలో కొన్ని పథకాలకు, ఉత్తరాంధ్రలో వంశధార %-% నాగావళి నదుల అనుసంధానికి అంతర్ రాష్ట్ర జల వివాదం అడ్డంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యంగా అంతర్ రాష్ట్ర జల వివాదాల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. ఇవన్నీ అటుంచి కేంద్ర ప్రభుత్వం గోదావరి %-% కావేరి అనుసంధానం గురించి పట్టువదలని విక్రమార్కుడులా కొన్నేళ్లుగా వ్యవహరిస్తోంది. ఈ మధ్య రాష్ట్ర జల వనరుల శాఖపై సమీక్షా సమావేశాలు జరిగినప్పుడు అంతర్ రాష్ట్ర జల వివాదాల విషయం గాని, గోదావరి %-% కావేరి నదుల అనుసంధానం గాని ప్రస్తావనకు రాలేదు. రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చారో లేదో తెలియదు.కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి %-% కావేరి అనుసంధానం అంశంలో రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ముందుగా తేలితేనే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుబడుతున్న గోదావరి %-% కృష్ణ %-% పెన్నా అనుసంధానంపై ముందుకు వెళ్లేందుకు వీలు కలుగుతుంది. పైగా ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామ్‌ను కలసి రాష్ట్రం ప్రతిపాదిస్తున్న అనుసంధానానికి ఆర్థిక సాయం అభ్యర్థించారంటే గోదావరి %-% కావేరి అనుసంధానం అంశంపై ఏ వైఖరి తీసుకొంటారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పాగా వేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ గోదావరి %-% కావేరి అనుసంధానాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ అడ్డు పడకుండా ఉంటే ఎప్పుడో జరిగిపోయేది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సవాలక్ష షరతులు పెడుతోంది. పైగా ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఉన్నా తన వాటా నీళ్లు ఇచ్చేందుకు అడ్డు చెబుతోంది. మున్ముందు ఏం జరుగుతుందన్నది పక్కన పెడితే గోదావరిలో రెండు తెలుగు రాష్ట్రాల వాటాలు ఇంకా తేలలేదు. తెలంగాణ అడ్డగోలుగా వాదిస్తోంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1480 టీఎంసీల్లో తమ వాటా 967.94 టీఎంసీలనీ, ఆంధ్రప్రదేశ్ వాటా కేవలం 530 టీఎంసీలనీ తెలంగాణ వాదన. ఇటీవల జరిగిన గోదావరి యాజమాన్య బోర్డు సమావేశంలో సీతమ్మ సాగర్ డీపీఆర్‌ను తెలంగాణ సమర్పించినపుడు ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్లు నికర జలాలు లేవని అభ్యంతరం చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్రప్రదేశ్ వాటా 530 టీఎంసీలేనని తెగేసి చెప్పారు. అయిదేళ్లు అధికారంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి కేసీఆర్ ఏం చెబితే దానికి తలూపడంతో సరిపెట్టారు.

## వసతి ఓకె... ఆహారమే!

**మెనూ అమల్లో ఇబ్బందులు**

ప్రస్తుతం కొన్ని వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం అందడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను అమలుచేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనంలో విద్యార్థులకు అందించాల్సిన ఆహార పదార్థాలతో ప్రభుత్వం మెనూ విడుదల చేసింది. ఈ మేరకు ఆహారం అందడం లేదు. చిక్కీలు, అరటిపండ్లు, రాగిజావ కొన్ని వసతిగృహాల్లో ఇవ్వడం లేదు. కొన్నిచోట్ల వండిన ఆహారంలో నాణ్యత లేదు. దీంతో తినలేని పరిస్థితి ఎదురవుతోందని విద్యార్థులు వాపోతున్నారు.

ఫ కంచరపాలెంలోని గిరిజన సంక్షేమ శాఖకు చెందిన వసతిగృహంలో శుక్రవారం ఉదయం వడ్డించిన పెసర పప్పు పొంగలి గట్టిగా ఉండడంతో చాలామంది విద్యార్థులు తినలేదు. రాత్రిపూట వడ్డించే ఆహారంలో నాణ్యత ఉండడం లేదని, కూరలు రుచిగా ఉండడం లేదని పలువురు పేర్కొన్నారు.

ఫ సీతమ్మధారలోని విద్యార్థులకు శుక్రవారం ఉదయం పెట్టిన కిచిడీ పులిహోరను తలపించింది. ప్రతిరోజూ సాయంత్రం రాగి జావ, స్నాక్స్ ఇవ్వాల్సి ఉండగా అప్పుడప్పుడు ఇస్తున్నారని విద్యార్థులు తెలిపారు.

**ఒకే గదిలో పది మంది..**

చాలా వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించినప్పటికీ ఇంకా కొన్నింటిలో వసతి సమస్య ఎదురవుతోంది. మద్రిపాలెం జ్యోతినగర్‌లో రెండంతస్థుల ప్రైవేటు భవనంలో బీసీ సంక్షేమ శాఖ వసతిగృహం నడుస్తోంది. ఇందులో 120 మంది విద్యార్థులు ఉంటున్నారు. చిన్న గదిలో పదిమంది చొప్పున సర్దుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. కేవలం ఆరు మరుగుదొడ్లు మాత్రమే ఉండడంతో జీవీఎంసీ పబ్లిక్ టాయ్‌లెట్స్ దిక్కవుతున్నాయని చెబుతున్నారు.

**చాలని చార్జీలతో ఇబ్బంది..**

ప్రస్తుతం ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం రోజుకు రూ.53 చొప్పున మెస్ చార్జీలు ఇస్తోంది. పెరిగిన ధరలతో భోజనం పెట్టడానికి రూ.100 ఖర్చవుతోందని, ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో మెనూ అమలుచేయలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉండడం కూడా ఇబ్బందిగా పరిణమించిందని, సరకులు తెచ్చుకోలేకపోతున్నామన్నారు.

## ఎట్టకేలకు మోక్షం

**ప్రధాన కాల్వ ఏర్పాటు...**

రిజర్వాయర్ పంప్‌హౌస్ నుంచి 12కిలోమీటర్ల పొడవుతో ప్రధాన కాల్వను మండలంలోని బోయిని గూడెం వరకు ఏర్పాటు చేశారు. అక్కడ రెండు మార్గాలుగా విభజించారు. ఒక కెనాల్ పాలకుర్తి రిజర్వాయర్‌కు, మరొకటి లింగాల ఘనపురం మండ లంలోని నవాబుపేట రిజర్వాయర్‌కు వెళ్లేలా కాల్వ ఏర్పాటు చేశారు.

షటర్స్ లేకపోవడంతో..

ప్రధాన కాల్వ ద్వారా వచ్చే జలాలు బోయిన గూడెం వద్ద నుంచి పాలకుర్తి, నవాబుపేట రెండు వైపుల వెళ్లేలా కాలువల నిర్మాణం జరిగినా షటర్స్‌ను ఏర్పాటు చేయలేదు. ఒకవేళ షటర్స్‌ను ఏర్పాటు చేసి ఉంటే ఒకవైపు వాటిని మూసివేస్తే మరోవైపు జలాలు వెళ్లే అవకాశం ఉండేది. ప్రతీ ఏటా జలాలను అధికా రులు విడుదల చేసినా, పాలకుర్తి వైపుగల కెనాల్ వంపుగా ఉండడంతో జలాలు పూర్తిగా ఆటువైపే వెళ్లే పరిస్థితి నెలకొంది. నాటి నుంచి నేటి వరకు నవాబు పేట జలాలు వెళ్లిన దాఖలాలు లేవు.

**15ఏళ్ల తర్వాత..**

నవాబుపేట కెనాల్ ద్వారా జలాలు ప్రవహించని పరిస్థితి నెలకొంది. ఘన్‌పూర్ మండలంలోని పలు గ్రామాలకు, రఘునాథపల్లి, లింగాలఘనపురం మండ లంలోని అనేక గ్రామాలు సాగుకు నోచుకో లేదు. అప్పటి పాలకుర్తి ఎమ్మెల్యే, మంత్రి దయాకర్ రావు మాత్రం తన నియోజకవర్గానికి ప్రతీ ఏట గోదావరి జలాలను తలరించుకు వెళ్లారనే విమర్శలు ఇప్పటికీ ఉన్నాయి. బోయినిగూడెం వద్ద నుంచి పా లకుర్తి వరకు గల కెనాల్‌లో ఎలాంటి అడ్డంకులు రా కుండా ఎప్పటికప్పుడు కెనాల్‌ను పర్యవేక్షించి కాల్వకు మరమ్మతు పనులు చేయించినట్టు ఆరోపిస్తున్నారు.

**నవాబుపేట కాల్వ అభివృద్ధికి నిధులు..**

రిజర్వాయర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు 31కిలోమీటర్ల పొడవుతో కెనాల్‌ను తవ్వారు. ఆర్ఎస్ మెయిన్ కెనాల్ నుంచి మండలంలోని బోయిన గూడెం వరకు 12 కిలోమీటర్ల దూరం మేర కెనాల్‌కు సీసీ లైనింగ్ పనులు పూర్తిచేశారు. బోయినిగూడెం వద్ద నుంచి నవాబుపేట రిజర్వాయర్ వరకు 19కిలోమీరట్ల మేర కెనాల్ పనులను అసంపూర్తిగా వదిలేశారు. సీసీ లైనింగ్ చేయలేదు. తవ్విన కెనాల్ కాస్తా పూడ్చుకు పోయింది. రఘునాథపల్లి మండ లంలోని శ్రీమన్నారాయణపురం -బాంజీపేట గ్రామాల పరిధిలోని కెనాల్‌లో ఇసుక మేటలు వేశాయి. నవాబుపేట రిజర్వాయర్ సమీపంలో కుందారం ఫీడర్ ఛానల్ వద్ద ఓటీని (అండర్ టన్నెల్) ఏర్పాటు చేయాల్సి ఉంది. 16ఎల్, 18ఎల్ సబ్ కెనాల్స్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండడడం తో పనులు పెండింగ్ అయ్యాయి. దీంతో అనేక ఏళ్లు గా జలాల కోసం ప్రజల ఎదురుచూపులు ఎదురుచూపులుగానే మారాయి.

**ప్రయోజనం పొందే గ్రామాలు...**

నవాబుపేట కెనాల్ మరమ్మతు పను లు పూర్తైతే స్టేషన్‌ఘన్‌పూర్ మండలం లోనిబోయినిగూడెం, కోమటిగూడెం, రఘు నాథపల్లి మండలంలోని కంచనపల్లి, బా నాజీపేట, ఎల్లారెడ్డిగూడెం, నారాయణపు రం, కుందారం లింగాలఘనపురం మడం లంలోని నవాబుపేట గ్రామాలతో పాటు రిజర్వాయర్ నిండితే లింగాలఘనపురం మండలంలోని గ్రామాలకు మేలు జరగ నుంది. కెనాల్ పనులు పూర్తైతే 54వేల ఎకరాలకు, నవాబుపేట రిజర్వాయర్ దిగు వన 53వేల ఎకరాలకు సాగునీరు అంద నుంది. దీంతో 1.07లక్షల ఎకరాల ఆయ కట్టు రైతులు రెండు పంటలను పండి చుకునే అవకాశం ఉంది.

## ప్లీజ్ నాన్న మమ్మల్ని చంపొద్దు.. కాళ్లు పట్టుకున్నా కనికరించని తండ్రి

ప్లీజ్ నాన్న.. మమ్మల్ని చంపొద్దు నాన్నా.. నీ కాళ్లు పట్టుకుంటా నాన్నా.. కాపాడు నాన్నా అని కూతురు మొరపెట్టుకున్నా కన్నతండ్రి మనసు కరగలేదే. తాను చేసిన తప్పుకు అభం సుభం తెలియని ఆ పసి పిల్లలను కడతేర్చాడు. తన ఇద్దరి కూతుళ్లతో ఆత్మహత్య చేసుకోవాలని వెళ్లి అతడు బతికిపోయి.. జాలి దయా లేకుండా కూతుళ్లను చంపేశాడు. ఈ వ్యవహారాన్నంతటినీ చూసిన ఓ వ్యాన్ డ్రైవర్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే..

ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా ఈపూరు మండలం పనికుంట గ్రామానికి చెందిన తురుమెళ్ల వెంకట నాగాంజనేయ శర్మ వృత్తిరీత్యా ఓ దినపత్రికలో విలేఖరిగా చేస్తున్నాడు. అయితే నాగాంజనేయ శర్మ భార్య అనారోగ్యంతో మంచం పట్టడంతో.. తన ఇద్దరు కూతుళ్లు యామిని(10), కావ్య(7) అతడే చూసుకుంటున్నాడు.

**విపరీతంగా అప్పులు**

మరోవైపు నాగాంజనేయ శర్మ విపరీతంగా అప్పులు చేశాడు. దీంతో అప్పులిచ్చిన వారి నుండి అతడికి ఒత్తిడి ఎక్కువైంది. ఏం చేయాలో అర్థం కాలేదు. ఆపై ఓ నిర్ణయానికి వచ్చాడు. ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాడు. అయితే తనతో పాటే తన కూతుళ్లను కూడా అనంతలోకాలకు తీసుకుపోవాలనుకున్నాడు. దీంతో మంచం పట్టిన భార్యను వదిలేసి ఇద్దరు కూతుళ్ళతో కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమయ్యాడు.

**ప్లీజ్ కాపాడు నాన్నా**

ఇద్దరు పిల్లలను ఆసుపత్రిలో చూపించాలంటూ బైక్ పై ఎక్కించుకొని ముప్పాళ్ల కాల్వలోకి బైక్‌ను తీసుకెళ్ళాడు. దీంతో ఊపిరాడక చిన్న కూతురు అక్కడికక్కడే చనిపోయింది. ఇక ఈత వచ్చిన నాగాంజనేయ శర్మ మునగకపోవడంతో పెద్ద కూతురు తండ్రి కాలు పట్టుకొని "నాన్న, మమ్మల్ని చంపొద్దు.. నాన్నా.. నీ కాళ్లు పట్టుకుంటా నాన్న.. నీళ్లలో మునిగిపోతున్నాం నాన్న, మమ్మల్ని బయటికి తీయి నాన్నా" అంటూ బ్రతిమిలాడింది.

కానీ ఏమాత్రం చలించని నాగాంజనేయ శర్మ కాలు పట్టుకున్న బిడ్డను వదిలించుకున్నాడు. దీంతో పెద్ద కూతురు కూడా మునిగి చనిపోయింది. ఇక నాగాంజనేయ శర్మకు ప్రాణం మీద తీపి పుట్టిందేమో.. పిల్లలని చంపేసి ఈదుకుంటూ ఒడ్డుకు వచ్చేశాడు. ఇదంతా చూసిన పాల వాహనం డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నాగాంజనేయ శర్మను అదుపులోకి తీసుకొని, కాలువలో నుండి పిల్లల మృతదేహాలు బయటకి తీశారు.

## జగన్ కు ఈ అవార్డులన్నీ ఇవ్వొచ్చు

కొట్టి మొగసాలకెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు.

అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన రెండు లక్షల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ రెడ్డి... నిజాన్ని ఒప్పుకోకుండా... తానేదో తక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నానని, అందుకు తనకు బిరుదులు, అవార్డులు కూడా ఇవ్వొచ్చంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

"జగన్ రెడ్డికి నిజంగానే అవార్డులు, బిరుదులు ఇవ్వొచ్చు. తన అవినీతి సామ్రాజాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి ప్రపంచ స్థాయిలో అవినీతి పరుడిగా పేరు సంపాదించినందుకు 'ఇంటర్నేషనల్ క్రిమినల్' అనే అవార్డు ఇవ్వొచ్చు. ప్రజా రాజధాని అమరావతి పై హామీని తుంగలో తొక్కినందుకు, హామీలు ఇచ్చి ప్రజలను మోసిగించినందుకు 'నమ్మక ద్రోహి' అనే అవార్డు కచ్చితంగా ఇవ్వాల్సిందే.

ఆర్థిక నేరగాడిగా జైలు శిక్ష అనుభవించి దేశంలోనే అందరి కన్నా ఎక్కువ కాలం బెయిల్ పైన బయట ఉన్న వ్యక్తిగా ' బెయిల్ పక్షి' అనే బిరుదు ఇవ్వాల్సిందే. పదే పదే అబద్ధాలు చెబుతూ... చెయ్యని, చేయలేని గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డికి 'పిట్టల దొర' టైటిల్ కరెక్ట్ గా సెట్ అవుతుంది.

సిగ్గు లజ్జా ఉన్న ఏ వ్యక్తి కూడా చేయని విధంగా సొంత చెల్లెళ్లనే రోడ్ల మీదకు ఈడ్చి వారి పరువు తీసే లాగా సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టించి, వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడినందుకు 'ఆంధ్ర భ్రష్ట రత్న' అవార్డు ఇవ్వొచ్చు. తన ఐదేళ్ల పాలనలో హత్యలు, దాడులతో హడలెత్తించినందుకు 'నరరూప రాక్షసుడు' బిరుదు సరిగ్గా సరిపోతుంది" అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు.

## ఆ ధనరాశులు ఎక్కడివి?

'సోలార్' కరెంటుని సప్లై చేసే కాంట్రాక్టుల కోసం, అదానీ అనే ఒక పెద్ద పెట్టుబడిదారుడు, దేశంలోని కొన్ని రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు దాదాపు రెండు వేల కోట్ల రూపాయల లంచాలిచ్చాడని, వారం కిందట పత్రికలూ, టీవీలూ సరికొత్త వార్తలిచ్చాయి! 'అదానీ లంచాల కహానీ' అనీ, 'లంచాల అవదానీ' అనీ, సరదా శీర్షికలు పెట్టి మరీ! లంచాల వార్తల వెనక ఒక పెద్ద కథ వుంది! అదేమిటంటే, సూర్యుడి వల్ల వచ్చే ఎండ వేడినించీ కరెంటుని(సోలార్ ఎనర్జిని) తయారు చేయించడం కోసం, అదానీ కంపెనీ, ప్రపంచ వ్యాప్తంగా, 6 వేల, 3 వందల కోట్ల పెట్టుబడులు సేకరించిందట! వాటిల్లో 15 వందల కోట్లని అమెరికాలోని బ్యాంకుల నించీ, అక్కడి ఇతర ఆర్థిక సంస్థల నించీ కూడా! అలా అమెరికా నించీ నిధులు సేకరించిన స్వదేశీ, విదేశీ కంపెనీలు ఏవైనా, తమ వ్యాపార ప్రయోజనాల కోసం, ఏ దేశంలో అయినా, ప్రభుత్వనేతలకు గానీ, అధికారులకు గానీ, లంచాలుగా ఇచ్చినా, ఇస్తానని ఆశజూపినా, అది అమెరికాలో ఒక చట్టం ప్రకారం పెద్ద నేరం అట! అందుకే, అదానీ కంపెనీ మీద అమెరికా కేసులు పెట్టింది. అదానీ నేరం కొన్ని సంవత్సరాల క్రితమే జరిగినా, అదానీ మీద వున్న అమెరికా కేసుల వివరాలు మొన్నీ మధ్యే బయటపడడంతో, భారతదేశంలో ప్రతిపక్షాలు, అదానీ మీద, కేంద్ర ప్రభుత్వం, అరెస్టుతో సహా, చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తున్నాయి. అదానీ, మోదీకి అత్యంత సన్నిహిత పెట్టుబడిదారీ మిత్రుడు కాబట్టి, అతని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోదని ప్రతిపక్షాలకు గట్టి అనుమానాలు!

అదానీ ఇచ్చిన లంచాల వ్యవహారం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ వున్న కాలంలో జరిగిందట! 'జగన్‌కి 1750 కోట్లు' లంచంగా ముట్టిందట! ఏది ఏమైనా, ఆ లంచాలు ఎవరు ఎవరికి ఇచ్చారో, ఎంత ఇచ్చారో, నోట్ల రూపంలో ఇచ్చారా, బంగారు నాణాల రూపంలో ఇచ్చారా, బహుమతుల రూపంలోనా, ఏ రూపాల్లో ఇచ్చారోటీ ఆ లంచాలు తీసుకున్న వాళ్ళు వాటిని ఎక్కడ ఎలా దాచుకున్నారో- ఆ వివరాలన్నీ మనకి అనవసరం. 'మనకి' అంటే, 'శ్రామిక ప్రజలకు' అని. శ్రామిక ప్రజలు అంటే, రకరకాల స్థాయిల్లో, ఇటూ, అటూ, మేధా శ్రమలూ, శారీరక శ్రమలూ చేసేవారు అనే కదా? ఆ లంచాలు ఇవ్వడానికి, వేల కోట్ల ధనరాసులు, ఆ లంచాలిచ్చే వ్యక్తికి ఎలా వచ్చాయి, ఎక్కణ్ణించీ వచ్చాయి అన్నదే మనకి ముఖ్యంగా రావలిసిన ప్రశ్న! అయితే, దీనికి సాధారణంగా మనలోనే కొందరు చెప్పుకునేది ఏమిటంటే: 'ఏముందీ, అదానీకి, అతడి పెట్టుబడుల వల్ల లాభాలు వస్తాయి కాబట్టి, ఆ లాభాల నించే, కొంత ఇస్తాడు' -అని! కానీ, మనకి అసలు తెలియవలిసింది, లంచాల డబ్బు గురించి కాదు, 'లాభాల' డబ్బు గురించే! అయినా, లాభం రావడం చాలా సహజమైన విషయం అయినట్టే, పెట్టుబడికి వడ్డీ లాభాలు రావా, రావొద్దా- అని, ప్రపంచ జనం, ఆర్థికవేత్తలతో సహా అందరూ అనేస్తారు, భావిస్తారు! లాభానికి వున్న మూల కారణం గురించి, దాని రహస్యం గురించి 160 ఏళ్ళ క్రితం, మార్క్సు వచ్చి చెప్పేవరకూ ఎవరికీ సరిగా తెలీనే తెలీదు. ఈ సోలార్ కరెంటు పరిశ్రమనే ఉదాహరణగా తీసుకుని, ఆ రహస్యం ఏమిటో తెలుసుకో గలం, మార్క్సుని చదివి.

ఏ పరిశ్రమలో అయినా, అది ఒక్క నిమిషం నడవాలన్నా, దానికి 2 అంశాలు కావాలి! సోలార్ పరిశ్రమకీ అలాగే, 2 అంశాలే! (1) కరెంటుని తయారు చేయడానికి మొట్టమొదట కావలిసిన 'సాధనాలు'. ఆ సాధనాలకి ఏవో పేర్లు వుంటాయి. సోలార్ పానల్సూ, మిరర్సూ, ఇన్వర్టర్లూ, వైర్లూ, గ్రిడ్లూ, మీటర్లూ, బ్యాటరీలూ, వగైరా వగైరాలు. ఆ సాంకేతిక వివరాలు దేనికైనా వుంటాయి. అవి అనవసరం. 'ప్రారంభ పదార్థం' ఇక్కడ సూర్యుడి నించీ వచ్చే ఎండే! ఎండ బాగాపడే అనేక ఎకరాల, విశాలమైన భూమి కూడా సహజ సాధనంగా కావల్సిందే ఇక్కడ. (2) ఆ సాంకేతిక సాధనాలతో సోలార్ కరెంటుని తయారు చేసి, దాన్ని నిల్వచేసి, దాన్ని పంపిణీ కూడా చేయడానికి ఎంతోమంది ఇంజినీర్లూ, రకరకాల టెక్నీషియన్లూ, నైపుణ్యం గల కార్మికులూ, సాధారణ శ్రమల కార్మికులూ కూడా ఎందరో కావాలి. వాళ్ళకి జీతాలు ఇస్తేనే, వాళ్ళకి పోషణ కదా? కాబట్టి, మొదట సాధనాలకు అయ్యే ఖర్చూ, తర్వాత శ్రామికులకు ఇచ్చే జీతాల ఖర్చూ- ఈ 2 ఖర్చులే 'పెట్టుబడి' అవుతాయి. ఈ పెట్టుబడి, ఎంత వుండాలో, జరగవలిసిన పనినిబట్టే కదా? ఎంత భూమిలో, ఎన్ని సాధనాలతో, ఎంత మంది కార్మికులతో, ఎంత 'సోలార్ కరెంటుని' తయారు చేయించాలనుకుంటారో, దానిని బట్టి ఎంత డబ్బు కావాలో వుంటుంది.

ఉదాహరణకి, బాగా ఎండలు వుండే రాజస్తాన్‌లో, 14 వేల ఎకరాల్లో, సోలార్ పరిశ్రమ పెట్టాలంటే, 50 వేల కోట్లు అవుతుందని ఒక లెక్క-అట! ఆ లెక్కల వివరాల గందరగోళంలోకి మనం, ఇంతకన్నా వెళ్ళొద్దు. ఎందుకంటే, ఎవరు ఎంత పెట్టుబడిని పోగుచేసుకోగలిగితే, దాన్ని బట్టి పరిశ్రమని చిన్నదో, పెద్దదో పెట్టుకుంటారు.

ఇక్కడ మన ప్రశ్న: లంచాల్ని ఐదో, పదో కాకుండా, కోట్లలో ఇవ్వాలంటే, వాళ్ళు భారీ పరిశ్రమ పెట్టాలి. దానికి భారీ పెట్టుబడి డబ్బు కావాలి కదా? ఈ గోలంతా ఎందుకంటే, ఏ పరిశ్రమకి అయినా, చివరికి లాభం ఎలా వస్తుందో తెలియడానికి. లాభం గురించి తెలిస్తే, లంచం గురించి తెలుస్తుంది. కాబట్టి, అసలు తెలుసుకోవలిసిన రహస్యం, లాభం ఎలా వస్తుంది?- అనే గానీ, కోట్ల కోట్ల లంచాలు ఎలా ఇస్తారు- అని కాదు. సోలారు కరెంటు పరిశ్రమని ఒక ఉదాహరణగా చెప్పుకుందాం. ఈ పరిశ్రమలో, సోలార్ కరెంటుని తయారు చేయడానికి, సాధనాల కోసం ఖర్చుని 80 అనుకుందాం. ఆ సాధనాలను ఉపయోగిస్తూ, సోలార్ కరెంటు తయారవడానికి అవసరమైన 'శ్రమలు' చేసే కార్మికులందరి జీతాలూ కలిసి 20. ఇది రెండో ఖర్చు. 2 ఖర్చులూ కలిసి 80o20=100. ఇదే పెట్టుబడి. కరెంటు తయారైంది. ఇదే కొత్త సరుకు. దీన్ని అమ్మడానికి పెట్టుబడిదారుడే ధరని నిర్ణయిస్తాడు. ఇక్కడ ఈ సరుకు ధర 120. ఈ ధరతో అమ్మకం జరుగుతుంది. 100 ఖర్చుతో తయారు చేసిన కరెంటుకి, 120 ఎలా వచ్చింది? ఆ 20 అదనంగా ఎలా వచ్చిందో, క్లుప్తంగా చెప్పుకోవాలంటే: (1) సాధనాలు 80 విలువ గల శ్రమతో గతంలో తయారయ్యాయి. అవి నిర్జీవమైనవి కాబట్టి, అవి ఏ శ్రమా చెయ్యవు. అందుకే, అవి తమ విలువకంటే, ఎక్కువ విలువని ఇవ్వలేవు. వాటి విలువ 80గానే వుంటుంది గానీ పెరగదు. అయితే, తయారైన సరుకుని (కరెంటుని) 120కి అమ్మినప్పుడు, ఆ 120లో, సాధనాల 80 విలువని తీసివేస్తే, మిగిలిన 40 విలువ ఏమిటి? సాధనాలను ఉపయోగిస్తూ, కార్మికులు, పనిదినం అంతా, కొత్తగా చేసిన శ్రమల విలువ అది. కానీ, యజమాని కార్మికులకు జీతాల పేరుతో ఇచ్చేది 20 విలువ మాత్రమే! పనిదినం 10 గంటలనుకుంటే, మొదటి 5 గంటల్లోనే, కార్మికులు 20 విలువగల శ్రమ చేసేస్తారనుకుందాం. అంటే, వాళ్ళకి యజమాని ఇచ్చే జీతం విలువకి సమానమైన శ్రమ చేసేస్తారన్నమాట! మిగతా 5 గంటలలో కార్మికులు చేసే శ్రమ అంతా, పెట్టుబడిదారీ యజమానికి, డబ్బు తీసుకోకుండా, ఉచితంగా, కార్మికులు అదనంగా 'శ్రమ' చేసిపెడుతున్నారని అర్థం! అదే అదనపు విలువ. దాన్నే పెట్టుబడిదారీ ఆర్థికశాస్త్ర భాషలో నాజూగ్గా 'లాభం' అంటారు. జీతాల విలువని మించి, అదనంగా విలువ లాగేలా పనిచేయించడమే 'శ్రమ దోపిడీ'! ఈ లాభం (మార్క్సు మాటల్లో 'అదనపు విలువ') మన ఉదాహరణలో, 20. (ఒక వేళ, 120 విలువ గల సరుకుకి ధరని పెంచి, 140కి అమ్మినా, పెరిగిన ధర కూడా, జరిగిన అదనపు శ్రమ విలువే. 20 అదనపు శ్రమ విలువగా వున్నది, ధరని పెంచినప్పుడు 40 అదనపు శ్రమ విలువగా కూడా విస్తరించిందని అర్థం.

అంటే, ఇక్కడ ధర, (శ్రమ విలువే!) అది, కొన్ని భాగాలుగా పంపిణీ అవుతుంది: (1) సోలార్ కరెంటు తయారీకి ఉపయోగించే సాధనాలు ఏ భూమిమీద అయితే అమర్చుతారో, ఆ భూమికి 'కౌలు' పేరుతో, లేదా 'అద్దె' పేరుతో కొంత వెళ్తుంది. (2) పెట్టుబడి కోసం డబ్బు ఇచ్చిన బ్యాంకులకి 'వడ్డీ'గా కొంత వెళ్తుంది. (3) ప్రభుత్వానికి కట్టే పన్నులు. (4) కాంట్రాక్టులు ఇప్పించినందుకు ప్రభుత్వ పెద్దలకు ఇచ్చే లంచాలు. (6) చివరికి మిగిలేది, తన సంస్థకి లాభం. ఈ లాభం డబ్బుల్లో, కొంత తన కుటుంబ పోషణకీ, విలాసాలకీనూ! ఎక్కువ భాగం, తన శ్రమ దోపిడీని పెద్ద ఎత్తున సాగించడానికి అవసరమైన అదనపు పెట్టుబడిగా వాడతాడు.

చివరికి తేలింది ఏమిటీ అంటే, లంచాలు అనేవి, కార్మికుల శ్రమల్ని దోచి సంపాదించిన 'లాభాల' (అదనపు విలువల) నించే వస్తాయి- అని! కాబట్టి, మేధా శ్రామికులారా! శారీరక శ్రామికులారా! లంచాలు ఇచ్చే వాళ్ళ కుటుంబాలనూ, లంచాలు తీసుకునే వాళ్ళ కుటుంబాలనూ పోషించేది కార్మికవర్గమే! అంటే, మనమే అని గ్రహించండి! ఈ గ్రహింపుని కార్మిక వర్గానికి ఇవ్వకుండా, ఎన్ని పేపర్లలో, ఎన్ని టీవీల్లో, ఎన్ని యూట్యూబుల్లో, ఎంత రాసినా, మాట్లాడినా, అవన్నీ కాయితాల కబుర్లే! కాలక్షేపం కబుర్లే అవుతాయి. అవి, అసలు నిజం వేపు జనాల దృష్టిని తిప్పలేవు.

# సేంద్రీయ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం



**ఆళ్లగడ్డ నవంబర్ 29 (రిపబ్లిక్ న్యూస్ )**

ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా కేవలం సేంద్రియ ఎరువులతో సాగైనా వ్యవసాయ ఉత్పత్తుల వల్ల ఎటువంటి అనారోగ్యం దరి చేరదని సంపూర్ణ ఆరోగ్యానికి సేంద్రియ ఎరువులతో పండించిన పంటల తోనే సంపూర్ణ ఆరోగ్యానికి సేంద్రియ ఉత్పత్తులే ఆధారమని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిళ్ళ రాజేష్ యాదవ్, డీజీఎం రాజేష్ కుమార్, ఏ ఎస్ ఎం.మోహన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు భరత్ ప్రశాంత్ లు అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా సంజామల మండల పరిధిలోని అల్వకొండ గ్రామంలో వినుత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్.పి సంస్థ ఆధ్వర్యంలో రైతన్నలకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తులను సద్వినియోగం చేసుకొనిపంటల అధిక దిగుబడులు సాధించాలన్నారు.రసాయన ఎరువులతో రైతన్నలకు అధిక పెట్టుబడులుసంభవిస్తాయన్నారు.అధిక పెట్టుబడులు పెట్టిన పంట దిగుబడులుతగ్గుతాయి అన్నారు.రైతులు ఆర్థికంగాఇబ్బందులు పడతారన్నారు.

రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు."వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్



(పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి 80 కోట్ల నిధులు

## మంజూరు - ఇన్చార్జి ఎస్ ఈ నాగరాజు



**బండి ఆత్మకూరు,నవంబర్ 29,( రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల జిల్లా వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయినట్లు పంచాయతీ రాజ్ ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని లింగాపురం గ్రామంలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఆయన వెంట డిఈ అయాజ్,ఏఈ వెంకట రాముడులు ఉన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణానికి రూ 80 కోట్ల నిధులు మంజూరు కాగా ప్రస్తుతం రూ 60 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు.సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది నిత్యం ఏదో ఒక చోట క్వాలిటీ పరీక్షలు చేస్తున్నారన్నారు. సిసి రోడ్డు వేసిన తర్వాత 21 రోజుల వరకు క్యూరింగ్ చేయాలని ఆయన కాంట్రాక్టర్లను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంలో ఏమాత్రం క్వాలిటీ తగ్గిన చర్యలు తీసుకుంటామని ఎస్ఈ సిబ్బందిని హెచ్చరించారు.

# బర్డ్స్ పాఠశాలలో జూనియర్,డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా..



## టీడీపీ నేత భూమాజగత్ విఖ్యాత్ రెడ్డి

**ఆళ్లగడ్డ నవంబర్ 29( రిపబ్లిక్ న్యూస్)**

ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని

చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో బర్డ్స్ హై స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన సెకండ్ ఫ్లోర్ ఓపెనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాలకు విచ్చేసిన జగత్ విఖ్యాత్ రెడ్డికి స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థినీ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన నూతన పాఠశాల భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భూమా విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ ముత్యాలపాడు లోని బర్డ్స్ స్కూల్ కి మా కుటుంబానికి ఎప్పటినుంచో అనుబంధం ఉందన్నారు. అప్పట్లో తమ తల్లి శోభా నాగిరెడ్డి స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారని ఇప్పుడు మళ్లీ సెకండ్ ఫ్లోర్ ఓపెనింగ్ కార్యక్రమానికి తాను హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.బర్డ్స్ స్కూల్లో టెన్త్ క్లాస్ వరకే కాకుండా ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి కాలేజీ ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని బర్డ్స్ స్కూల్ యాజమాన్యం వారు ఘనంగా సత్కరించారు.

అనంతరం బర్డ్స్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, టిడిపి నాయకులతో కలిసి యువ నాయకుడు భూమా విఖ్యాతి రెడ్డి స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, మైనార్టీ సెల్



ఉపాధ్యక్షుడు, చాగలమర్రి మాజీ సర్పంచ్ అన్సర్ భాష, అనంత విద్యాసంస్థల అధినేత రామ సుబ్బారెడ్డి, రెండవ ఎంఈఓ న్యామతుల్లా, అపుష్మ అధ్యక్షుడు అమీర్ భాష, నంద్యాల ఎస్పీజీ స్కూల్ హెచ్ఎం జీవ లత, ముత్యాలపాడు ఎస్పీజీ స్కూల్ హెచ్ఎం నలిని, బర్డ్స్ స్కూల్ అడ్వైజర్స్ చాణక్య రాజు, మాణిక్య రాజు, బాలకృష్ణ, టిడిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, రమణారెడ్డి, రఘునాథరెడ్డి, శివారెడ్డి, తదితర నాయకులు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోట కందుకూరు ఆలయంలో

## స్వాతి నక్షత్ర వేడుకలు



**ఆళ్లగడ్డనవంబర్ 29(రిపేపబ్లిక్) న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామ సమీపంలోని వెలసిన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయంలో కార్తీక మాస శుక్రవారం స్వాతి నక్షత్రం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ యోగానంద లక్ష్మి నరసింహా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి అభిషేకాలు మరియు విశేష అలంకరణ నిర్వహించారు. శ్రీరామ దండు భజన సంఘం ( పుల్లయ్య) వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రబి పంట నమోదుపరిశీలించిన ఏడి ఆంజనేయ,ఏవో పవన్ కుమార్.



**వెలుగోడు నవంబర్ 29 రిపబ్లిక్ న్యూస్**

వెలుగోడు మండల వెలుగోడు గ్రామంలో రబి పంట నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఏడి ఆంజనేయ, ఏవో పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన రైతులు పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలని, పంట నమోదు యొక్క ఉపయోగాలను రైతులకు వివరిం చారు. రబీలో సాగు చేసే మినుము, మొక్కజొన్న ,వరి ఇతర పంటలకు పంట బీమా ప్రీమియం చెల్లించి రైతులు ప్రతికూలమైన వాతావరణ పరిస్థితుల్లో రక్షణగా ఉంటుందని తెలిపారు. పంట బీమా చేసుకోవడానికి డిసెంబర్ 15 ఆఖరి తేదీ ,వరికి డిసెంబర్ 31 తేది అని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎన్ పి ఎస్ ఎస్ నేషనల్ పెస్ట్ సర్వేలన్స్ సిస్టం ఆప్ పనితీరును పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ద్వారా వ్యవసాయ శాఖ వారు పైరులు ఆశించిన పురుగులు మరియు తెగుళ్లను యాప్ ద్వారా నమోదు చేస్తే ఆ గ్రామ ప్రజలకు పంటలను ఆశించిన పురుగు మరియు తెగుళ్లపైన యాజమాన్య పద్ధతులను రైతులకు అందుతాయని తెలిపారు. రైతు సేవా సిబ్బంది త్వరగా పంట నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అంజిత్ కుమార్ రెడ్డి ,సుధారాణి రైతు సేవ కేంద్రం సిబ్బంది రామకృష్ణ, వెంకట శివ, నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో కోనేరు

## పరిశీలించిన అధికారులు



**బండి ఆత్మకూరు,నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):-** శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేర్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలోని పంచ బుగ్గల కోనేటినీ ఆర్డబ్ల్యూఎస్ జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు.నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా ఇటీవల ఓంకార క్షేత్రం సందర్శించి స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ క్రమంలో భక్తులు ఎంతో విశిష్టత గల పంచ బుగ్గల కోనేరులో మురుగు చేరి అపరిశుభ్రంగా తయారైందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీంతో కొనేరులో పుణ్య స్నానాలు ఆచరించేందుకు కూడ అవకాశం లేదనే భక్తుల సూచన మేరకు జిల్లా కలెక్టర్ కోనేరు పరిశీలించి వాటి మరమ్మతుల కోసం ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులను పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.దీంతో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డి ఈ ఈ ఉమాకాంత్, ఏఈలు లక్ష్మీ నరసింహ పవన్ కుమార్ లు శుక్రవారం ఓంకార క్షేత్రాన్ని సందర్శించి పంచ బుగ్గల కోనేరును పరిశీలించారు.కోనేరులోకి వస్తున్న నీటి ప్రవావాం గురించి ఆలయ కార్యనిర్వహణాధికారి నాగప్రసాద్ తో వివరాలడిగి తెలుసుకున్నారు.కోనేరు మరమ్మత్తుల కోసం చర్యలు తీసుకుంటామని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.వెంటవారి వెంట ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ నడిపెన్న,భక్తులు పిట్టం రామకృష్ణారెడ్డి,సిద్ధం ప్రతాప్ రెడ్డి,నారాయణ తదితరులు ఉన్నారు.

# యోగ సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుంది

## నిత్యం పని ఒత్తిడితో ఉండే వారికి

## యోగా మంచి ఔషదంలా

## పనిచేస్తుంది

## నేడు పోలీసు పెరేడ్ డ్రిల్ లో

## భాగంగా యోగా సాధన ఏర్పాటు

**నంద్యాల క్రైం, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**

సాయుధ బలగాల (ఆర్) అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ పెరేడ్ డ్రిల్ కార్యక్రమంలో భాగంగా యోగా ట్రైనర్ ఆశ సహకారంతో నిత్యం పని ఒత్తిడితో సిబ్బంది ఇబ్బందులు పడకుండా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని సదుద్దేశంతో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి ఎంతో ముందుచూపుతో మన సమాజాన్నిఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో యోగా అనే చక్కటి ప్రక్రియను ఏర్పాటు చెయ్యడం జరిగింది. మనకున్న ఒడిదుడుకులతో,పని ఒత్తిడితో ఎన్నోరకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ యోగాను తన దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలని తద్వారా కొన్ని అనారోగ్య సమస్యలు దురమౌతాయి. యోగ సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని, మానసిక ప్రశాంతత కల్గుతుంది. ధ్యానం,యోగా వల్ల ఎంతో ప్రశాంతత చేకూరుతుందని, సంపూర్ణముగా జీవించడం ఎలాగో ధ్యానం ద్వారానే అలవడుతుందన్నారు. పోలీసులు విధులలో రోజువారి జీవితాలు ఆరోగ్య మానసిక ఒత్తిడికి



గురవుతుంటారని, యోగ సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి పూర్తిగా బయటపడవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఇస్మాయిల్, ఆన్సర్ భాష, రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్, శ్రీనివాసులు, నంద్యాల టౌన్ లోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిరివెళ్లమండలం విశ్వహిందూ పరిషత్ఆధ్వర్యంలో


## మండల హిందూ సమ్మేళన కార్యక్రమం



సిరివెళ్ల మండలంలోని గంగవరం గ్రామంలో గల వేణుగోపాలస్వామి ఆలయం నందుడిసెంబర్ 1న ఆదివారం హిందూ సమ్మేళనం నిర్వహించబడునని విశ్వహిందూ పరిషత్ సిరివెళ్లప్రఖండ సహ కార్యదర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. వారు మాట్లాడుతూ, హిందూ దేవాలయాలపై వందల సంవత్సరాల నుండి జరుగుతున్న దాడులు, నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. దేవాలయాలలో అన్యమతస్తుల నియమకం,దేవలయాల ఆస్తులు అన్యాక్రాంతం, ధార్మిక విశ్వాసాలకు అపహస్యం చేయడం లాంటిసంఘటనలతో రాజకీయాల ద్వారా,దేవలయాల శాఖ కలుషితమైందని స్పష్టమైందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని,నిర్వహణ బాధ్యతను హిందూ సమాజానికి పూర్తిగా అప్పగించాలంటూ లక్షలాది హిందూ బంధువులతో హైందవ శంఖారావం పేరిట భారీ బహిరంగ సభ 2025 జనవరి ఆదివారం నాడు విజయవాడ లో జరుగుతందని అన్నారు హిందూ సంఘటన శక్తిని నిరూపించే ఈ మహా ఉద్యమంలో, మన మండలంనుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రణాలిక చేయడం కోసం, డిసెంబర్ 1, 2024( ఆదివారం )హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది.కావున ప్రతి గ్రామం నుండి ఆదిక సంఖ్యలో హిందువులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. అదేవిధంగా గంగవరం గ్రామంలో మధ్యాహ్నం వేణుగోపాల ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని మరియు అదేవిధంగా సిరివెళ్ల లోని శివాలయం నందు సాయంత్రం 5 గంటల నుండి ఏడు గంటల వరకు హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## శ్రీ కోట వీరభద్ర స్వామి కి వైభవంగా

## ఉంజల సేవ వేడుక.



**నందికొట్కూర్ నవంబర్ 29 రిపబ్లిక్ న్యూస్** నందికొట్కూరు పట్టణంలోని శ్రీ కోట వీరభద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం మొట్టమొదటిసారిగా వీరశైవుల ఆధ్వర్యంలో వీరభద్ర స్వామికి సహస్ర దీపాలంకరణ సేవ మరియు గుంజల సేవ నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర శైవులు మరియు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఈశ్వరునికి విశేషంగా భస్మాభిషేకం మరియు నంది కోలా సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతినిస్తూ ప్రసాద వితరణ చేపట్టారు.

## టిడిపి సభ్యత్వం ప్రజల పాలిట

## శ్రీరామరక్ష...డాక్టర్ జాకీర్ హుస్సేన్.

## వెలుగోడు పట్టణంలో 2100

## సభ్యత్వాలు పూర్తి..ఖలీల్.



**వెలుగోడు నవంబర్ 29 రిపబ్లిక్ న్యూస్** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రజలకు శ్రీరామరక్ష అని డాక్టర్ జాగృతి అని పేర్కొన్నారు. వెలుగోడు పట్టణంలో నేటి వరకు 2100 సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖలీల్ ఖాన్ తెలిపారు.

వెలుగోడు పట్టణం నందు శుక్రవారం శ్రీశైలంనియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సిపి నగర్ నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం తెదేపా నాయకులు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, యూనిట్ ఇంచార్జ్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, టిడిపి సోషల్ మీడియా నాయకులు, హుస్సేన్ సాహెబ్, ఐ టీడీపీ సభ్యులు ముజీబ్, ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మనోహర్, మస్తాన్, పీర్ భాష తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు .

# ఘనంగా లక్ష బిల్వార్చన



**మహానంది, నవంబరు29,(రిపబ్లిక్ న్యూస్):** మహానంది క్షేత్రంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈఓ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ,శాంతారామ్ బట్, హనుమంతు శర్మ, ఆంజనేయ శర్మ,ఋుత్వికులు, ఉదయం మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు రామకృష్ణారెడ్డి, విజయకుమారి దంపతులతో పాటు,వంశీదర రెడ్డి, లేనా హేమంత రెడ్డి, ప్రగతి లు ఆశీనులుకాగా గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంతో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సర్వేలను 100% పూర్తి చేయాలి
## డిపిఓ...జమీవుల్ల.



**వెలుగోడు నవంబర్ 29 రిపబ్లిక్ న్యూస్** జిల్లా పంచాయతీ అధికారి జమీ ఉల్లా వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ నీ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ సిబ్బందితో స్వర్ణ పంచాయితీ సర్వే , హౌస్ హెూల్డ్ జియో టాకింగ్, ఎన్ పి సి ఐ సర్వేను 100% పూర్తి చేయాలని ఆదేశించారు .రేపటి పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఉదయం 6 గంటల నుండి మొదలుపెట్టి సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మురళి సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది ముజీబ్ , ఇర్ఫాన్ లు పాల్గొన్నారు.

## జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో
## భాగంగా ముమ్మర తనిఖీలు

### ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు

### అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విస్తృత తనిఖీలు





**నంద్యాల క్రైం, నవంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):** విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో విస్తృత తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ మద్యం ,పిడిఎస్ రైస్ , గంజాయి మొదలగు వాటిని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విసిబుల్ పోలీసులు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సైబర్ క్రైమ్ ,రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు ,మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో నేరనియంతరణ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా విసిబుల్ పోలింగ్ తనిఖీలు ఆయా గ్రామాలలో పోలీసు అధికారులు వారి సిబ్బందిచే ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు శాంతిభద్రతలపై భరోసా కల్పించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి గాయాలు

**మహానంది, నవంబరు29,** మహానంది మండలం సీతారామాపురం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు అయినట్లు తెలిసింది. శుక్రవారం రాత్రి రెండు బైకులు డి కొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సీతారామాపురం గ్రామానికి చెందిన కేశవరెడ్డి అనే వ్యక్తి కి కాలు విరిగినట్లు తెలిసింది. మరో వ్యక్తి కి గాయాలు కావడంతో గాయపడిన వారిని చికిత్సకోసం నంద్యాలకు తరలించినట్లు తెలిసింది.

# ఉమామి తబ్లీగ్ ఇజ్ తెమా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**ఆత్మకూరు నవంబర్ 29( రిపబ్లిక్ న్యూస్):**
2025 జనవరి 7,8,9 తేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరిగే ఉమామి తబ్లీగ్ ఇజ్ తెమా కార్యక్రమాన్ని ఇజ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు విజయవంతం చేయాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణ శివారు ప్రాంతంలో తబ్లీగ్ ఇజ్ తెమా కార్యక్రమ ఏర్పాట్లపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్లతో కలిసి ఇజ్ కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జనవరి 7,8,9 తేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరగబోయే ఉమామి తబ్లిగే ఇజ్తెమా కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఇజ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఇస్తామాకు హాజరయ్యే అసంఖ్యాక జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలకు కేటాయించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే అక్కడున్నటువంటి అధికారులకు తెలియజేయాలని తెలిపారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కర్నూలులో నన్నూరు టోల్ ప్లాజా దగ్గర కూడా ఇస్తామాను ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చంద్రబాబు నాయుడు ఇస్తామాకు 10 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు అప్పుడు అధికారుల సహకారంతో ఇస్తామను జయప్రదం చేయడం జరిగిందని అలాగే మరొకసారి నంద్యాల జిల్లా ఆత్మకూరులో ఇస్తామాకు అవకాశం కల్పించడం అల్లా దయనే అని ఈ అవకాశాన్ని కూడా మనమందరం సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని కోరారు . అలాగే ఇస్తామాకు వచ్చేవారి కోసం నిర్వాహకులు కమిటీలను ఏర్పాటు చేసుకొని ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా కమిటీ వారు అన్ని చర్యలు తీసుకుని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉమామి తబ్లీగ్ ఇజ్ తెమా కార్యక్రమం జిల్లాలో జరగడం అదృష్టమని పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాల సహకరిస్తామన్నారు. పవర్ సప్లై, త్రాగునీటి వసతి, బారికేడింగ్, పారిశుధ్యం, టాయిలెట్ తదితర మౌలిక వసతులన్నీ ఇజ్ కమిటీ సభ్యులతో సంబంధిత అధికారులను అనుసంధానం చేసి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. ఆరు జిల్లాల నుండి వచ్చే దాదాపు రెండు లక్షల మందికి అవసరమయ్యే ఏర్పాట్లు చేసేందుకు పకడ్బందీ ప్రణాళిక వేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, స్థానిక ఆర్డిఓ, ఇతర ఉన్నత స్థాయి అధికారులను కోఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. అవసరమయ్యే అన్ని శాఖల నుండి ప్రతిపాదనలు తీసుకొని చక్కటి ప్రణాళికతో ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో పెద్ద ఎత్తున జరిపే ఇజ్ తెమా కార్యక్రమ నిర్వహణ కోసం మంత్రితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధుల మంజూరుకు ఒప్పించామన్నారు గతంలో కూడా కర్నూలులో జరిగిన ఇజ్



తెమా కార్యక్రమానికి 10 కోట్ల రూపాయలు పెద్ద ఎత్తున మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం రావడం మన అదృష్టమని అందరూ కలిసి ఎలాంటి సమస్యలు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలని సూచించారు. గతంలో తాను మంత్రి సహకారంతో షాది ఖానాలు, మసీదుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించి పూర్తి చేయించడం జరిగిందన్నారు.

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా పకడ్బందీ ప్రణాళిక చేపట్టడంతో పాటు లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అలాగే పార్కింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే హెల్ప్ డిస్క్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ శిశు మరణాల రేటు జీరో స్థాయికి తీసుకరండి.



## గర్భిణీ స్త్రీ, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించండి.
## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, నవంబర్ 29, రిపబ్లిక్ న్యూస్ ::**
పుట్టిన వెంటనే నవజాత శిశువులు మృత్యువాత పడకుండా నిరంతరాయంగా పాలఫ్ చేస్తూ పిల్లలను సంరక్షించే బాధ్యత వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మేటర్నిటీ అండ్ చైల్డ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫరుల్లా, జిజిహెచ్ గైనకాలజిస్ట్ డా. పద్మజ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీజ, డిఐఓ డా. ప్రసన్న, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ప్రసవ సమయంలో, అప్పుడే పుట్టిన నవజాత శిశువును సంరక్షించుకోవడంలో మెళుకువలతో కూడిన శిక్షణ ఇవ్వాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ప్రసవం తర్వాత మాతృ మరణాలు జరిగి పిల్లలను అనాధలు చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా తల్లి బిడ్డలను సంరక్షించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం భాధకరమన్నారు. ఇది నాపని, ఇది వాళ్ళపని ఒకరి మీద ఒకరు వేసుకోకుండా సమన్వయంతో పనులు చేసుకుంటూ వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసమే ప్రతి సోమవారం అధికారులు, సిబ్బందిని ఒకే చోట సమావేశపరిచి కోఆర్డినేషన్ ఇబ్బంది లేకుండా పలు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వెళ్లడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇటీవల తాను అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు చిన్న గదిని కూడ శుభ్రం పెట్టుకోలేని స్థితిలో వున్నారన్నారు. పిల్లలకు గ్రుడ్లు ఇవ్వడంలో, పోషణ్ అభియాన్ కిట్ల సరఫరాలో నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గత సమావేశంలో నాలుగు మాతృ మరణాలు, మూడు శిశు




మరణాలు జరిగాయని... వచ్చే సమావేశానికి జీరో స్థాయిలో ఉండాలని చెప్పినప్పటికీ ప్రస్తుత క్వార్టర్లో మూడు శిశు మరణాలు, ఒక మాతృ మరణం జరగడం బాధాకరమన్నారు. మాతృ శిశు మరణాల నివారణలో వైద్యశాఖ స్త్రీశిశు సంక్షేమ శాఖలు పూర్తిగా వైఫల్యం చెందాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, సకాలంలో వైద్యం అందకపోవడం, పుట్టిన వెంటనే సరైన చికిత్స చేయకపోవడం, ముందస్తుగా ప్రసవం వంటి తదితర కారణాలతో మృత్యువాత పడుతున్నారని క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మెరుపరచుకొని భవిష్యత్తులో ఎలాంటి మాతృ, శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ వైద్య, స్త్రీ శిశు సంక్షేమ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రోడ్లకు కొత్తరూపు

### చోడవరంలోని పీఎస్పేట రోడ్డులో
### జరుగుతున్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు
### శరవేగంగా చోడవరం- పీఎస్పేట రహదారి అభివృద్ధి పనులు
### పట్టణ పరిధిలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు
### మిగిలినచోట తారు రోడ్డు నిర్మాణం
### పలు గ్రామాల ప్రజలకు తీరనున్న రవాణా కష్టాలు

**చోడవరం, నలవంబరు 29:** ఐదేళ్ల నుంచి కనీస నిర్వహణ పనులకు నోచుకోక అత్యంత దారుణంగా తయారైన చోడవరం– పీఎస్పేట రహదారికి మంచి రోజులు వచ్చాయి. అడుగడుగునా భారీ గోతులతో అధ్వానంగా వున్న రోడ్డు రూపురేఖలు మార్చే పనులు మొదలయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపనతో సరిపెట్టిన ఈ రోడ్డు నిర్మాణ పనులు... కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే మొదలయ్యాయి.

చోడవరంలోని కొత్తూరు జంక్షన్ నుంచి పీఎస్పేట మీదుగా జన్నవరం వరకు రహదారిపై ఏర్పడిన భారీ గోతులతో పలు గ్రామాల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చోడవరంలోని కొత్తూరు జంక్షన్ నుంచి పీఎస్పేట వరకూ రోడ్డు దారుణంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే గోతుల్లో నీరు చేరి పంట కుంటలను తలపించేవి. గోతులు పూడ్చి రోడ్డును బాగు చేయాలని ఆయా పంచాయతీల ప్రజలు ఎన్నిసార్లు మొత్తుకున్నా నాటి వైసీపీ ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. అధికారులను అడిగితే.. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే తామేమి చేయగలమంటూ నిస్సహాయతను వ్యక్తం చేసేవారు. గత ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడతో, ఆటో డ్రైవర్లు శ్రమదానం చేసి గుంతలు పూడ్చారు. ఎట్టకేలకు సాధారణ ఎన్నికలకు కొద్ది నెలల ముందు వైసీపీ ప్రభుత్వం రూ. 2. 83 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించింది. అయితే



గిట్టుబాటు కాదంటూ కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 'పల్లె పండగ' పేరుతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. కొత్తూరు జంక్షన్ నుంచి పీఎస్పేట రోడ్డులో సామిల్లు వరకు సీసీ రోడ్డుతోపాటు డ్రైనేజీ కాలువలు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ముమ్మంగా సాగుతున్నాయి. దీంతో స్థానికులు, ఈ మార్గంలో రాకపోకలు సాగించే పలు పంచాయతీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ, కొత్తూరు జంక్షన్ నుంచి సా మిల్లు వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు నిర్మిస్తామని, మిగిలిన రోడ్డును బీటీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు.

### మానవత్వం చాటుకున్న కర్నూలు టు టౌన్ పోలీసులు.

**కర్నూలు (రిపబ్లిక్ న్యూస్):** .కాటిన్యం వెనక కారుణ్యం , పోలీసులంటే దండించేవారు కాదు, దయాగుణం కలిగిన వారని కర్నూలు పోలీసులు నిరూపించారు .కర్నూలు పట్టణంలో అనాథ వృద్ధురాలు (80) అనారోగ్యంతో రైల్వేస్టేషన్ దగ్గర శుక్రవారం మృతి చెందింది. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ నాగరాజా రావు, పోలీసు సిబ్బంది అనాథ శవానికి అండగా నిలిచారు.ప్రజలకు సేవలు చేసేందుకే తామున్నామంటూ తన సిబ్బందితో కలిసి వృద్ధురాలి శవాన్ని శ్రీ గురుదత్త సద్గురుదత్త కృపాలయము,



వైకుంఠ రథము వాహనంలో తీసుకెళ్ళారు.హిందూ సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

ఈ సంధర్భంగా కర్నూలు రెండవ పట్టణ పోలీసులను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రెండవ పట్టణ సిఐ నాగరాజా రావు , హెడ్ కానిస్టేబుల్స్ ఖాదర్, రసూల్ , పలువురు యువకులు ఉన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com